

జై శ్రీమన్నారాయణ

గోపికలు కాత్యాయని: వ్రతం
చేశారు తద్వారా శ్రీ కృష్ణుడి
ప్రేమను పొందారు.
గోదాదేవి ఆ వ్రతం
అనుకరించారు, మరియు
భగవంతుడితో
ఐక్యమయ్యారు. గోదాదేవిని
అనుసరించడం ద్వారా, శ్రీ
కృష్ణుని కృపను పొందటానికి
మనము ధనుర్మాస వ్రతం
చేస్తాము.

ASMAD GURUBHYO NAMAHA









SRIMATHE RAMANUJAYA NAMAHA





Smt. PADMAJA GARU ( VIJAYAWADA)

Smt. RAMANI GARU( SINGER) GUNTUR





DRAVIDA PASURALU NERPINA GURUVU GARU

TELUGU PAATALU NERPINA GURUVU GARU ( PASURALU BHAVAM)

ANDAL DIVYA THIRUVADIGAL E SARANAM

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

ASMAD
GURUBHYO
NAMAHA



SRIMATHE
RAMANUJAYA
NAMAHA

# TIRUPPAVAI PASURALU BHAVAM LYRICS





ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

# శ్రీ ఆండాళ్ - ప్రార్థన



1. నీళాతుంగ, స్తనగిరి తటమున నిదురంబోయెడు, నిర్మలుని
ముద్దులు గుల్కెడు, పాటలబాడుచు, ముదము మీరగా, మెల్కొలిపి॥
2. శ్రుతి శత శిరముల, చక్కగ వెలసిన, తన పారార్థ్యము, బోధించి,
ముడిచియు విడిచిన, విరుల దండలచే, దృఢముగ నిగళితునించేసి,
3. బలిమి మీర, ఆభగవంతునితో, నందరు చెలులం, గూడుకొని
లీలల దేలెడు, గోదాదేవిని మరి మరి మ్రొక్కెద ముదమారన్.
4. హంసలు దిరిగెడు, పొలముల వెలసిన, విల్లిపుత్తూరిలో, నున్నట్టి,
ఆండాళ్ రంగని, కర్పణ జేసిన, వ్రతమును, విశదము జేయుచును,
5. ఇంపు మీరగా, పాడి యొసంగిన సొంపగు పాటల, మాలలను
ముడిచియు విడిచిన, విరుల దండలతో నొసగిన దేవికి, మ్రొక్కెదము॥ రాధా-ము.
6. ముడిచిన (తొడిగిన) విడిచిన, దండల నొసగిన వెలుగు తీగయై, వెలయుచును
కరముల దొడిగిన, పసిండి గాజులు, గలగల గలమని, మ్రోయగను॥
7. పాటలదండను. పరమున కొసగిన, భవ్యచరిత్రా, మా (తల్లీ) జననీ
నను (శ్రీవేకంట) శేషాచల నాథుని యొడిలో చేర్చుము చక్కగ శోధించి ॥
8. అనియెడు ప్రార్థన మీరకయుండగ మము రక్షింపుము మా తల్లీ !
రాధారమణ ముకుంద మురారే మోహన మురళీ గోవిందా ॥

# 1-మార్గళీ



(గొల్లపల్లి కన్యలు కొందరు, మరి కొందరు కన్యలను నోము నోచుటకై మేల్కొల్పుట)



1. భగవదంశమై, జగముల వెలసిన, మార్గశీర్షమను, మాసమునన్
షోడశ కళలన్, వెలుగుచు నుండెడు, చందురు డుండెడు, సుదినమునన్ ॥
2. తాప హారంబగు, జలకము లాడుట కుత్కంఠితలై, యుండినచో
రండు పోవుదము, నడువుడు ముందుగ, భూషణ రవములు చెలగగను ॥
3. సంపన్నంబగు బృందావనమున, సిరుల జెలంగెడు, చెలులారా,
బల్లెముచేకొని, మల్లుల నణచెడు, నందగోపకుని, నందనుడు ॥
4. సోగకనులతో, సొగసుగ వెలిచెడు యశోద సింగపు డింభకుడు,
శ్యామల దేహుండ, కమల లోచనుడు, చంద్రసూర్య సదృశాననుడు ॥
5. నారాయణుడే, మనకే యొసగును, కానుక లెల్లను, కొల్లగను
కృష్ణుని చేరగ, వలదను మానవా;ః రందరు ముదమున పొగడగను ॥
కామితంబులను, కొల్లగ నీనెడు సర్వసిద్ధిదము, మనోము (రాధానరమణ)

# ౨. వైయత్తు

(నోమునోచుటకు పాటింపవలసిన నియమములు తెలుపబడుచున్నవి)



1. భవ్య (కర్మ) భూమియగు, భూమండలమున, బ్రతికియు, బాళెదు (హాయిగనుండెడి) చెలులారా!
మననోమునకై మన మొనరించెడు సక్రమ పద్ధతి! వినరమ్మ ॥

2. పాలకడలిలో, (సంద్రమున) పాపరేనిపై, యోగ నిదురలో నున్నటి,
పరమ పురుషుని పదకంజంబుల, భక్తితో (బాడుచు) నాడుచు మైమరచి

3. నేతిని దినకను, పాలను ద్రావక వేకువ జామున నీరాడి,
కాటుక నలదక, పూలను ముడుకవ, కూడని చేతల జేయకను ॥

4. పరులకు ములుకులై, వరలెడు పలుకుల, నెప్పుడు నోటన్ బలకకను,
శక్తి కొలందిని ధర్మము దానము, దీనుల యెడలన్ (చై జూపి) జేయుచును

5. ఉజ్జీవించెడు విధమును గనుగొని, సంతస మెసగగ నోముదము
కామితంబులను కొల్లగ నీనెడు, సర్వ సిద్ధిదము మననోము,
రాధారమణ ముకుంద మురారే మురళీ మోహన గోవిందా

# ౩. ఓంగియులగళంద



(ఉత్తముని పేరును కీర్తించి, నోమునకు అంగమని స్నాన మాచరించినచో, వానకురిసి, లోకమంతయు సిరిసంపదలతో తులతూగును)



1. ముద్దు (ల) బాలుడై, మూడులోకముల మురియుచు గొలిచిన, యుత్తముని
   నామము బాడుచు, మననోమునకై మనము జలంబుల, నాడినచో ॥
2. దేశము లెల్లడ, క్షామము లేకనే నెల నెల, ముమ్మార్వర్షించి,
   గోముగ బెరిగెడు, పైరుల నడుమను చక్కని చేపలు చెలగగను ॥
3. నిగ నిగ లాడెడు కెంపు కలువలో మెరసెడు తుమ్మెద (తుమ్మెద జంటయు) నిదురింపన్
   గో శాలలో, మెల్లగ జొరబడి, కదలక మెదలక గూరుచొని ॥
4. హృష్టమై, పుష్టమై యుండెడు, పొదుగుల పట్టుక పాలను పిండినచో
   కుండల నింపెడు గోగణములతో తరగని సంపద పెంపొందున్
5. కామితంబులను కొల్లగ నీనెడు సర్వసిద్ధిదము మననోము
   రాధారమణ ముకుంద మురారే మురళీ మోహన గోవిందా ॥

# 4. అళిమళై క్కణ్ణా



([illegible])



1. గాంభీర్యాది గుణంబుల, నిధివై వెలసెడు వరుణ విభో !
నీవు శక్తిలో నించుక లోభము మా విన్నపంబును రానీకుమా ॥

2. సాగర మధ్యమునందు మునింగియు జలములు పూర్ణంబుగ ద్రావి
భువన మూలమగు నా భగవంతుని మేను విధంబున నల్లనై (నీలంబై)

3. మురహరు కరమున, భగ భగ వెలిగెడు చక్రము రీతిగ, మెరయుచును
వలమురి శంఖము, వలె (గంభీరముగ) రమ్యంబుగ నిలిచి
యురుములను, ఉరుముచును ॥

4. ఎడతెగ కుండగ శరవర్షంబులు గురిసెడు శార్ఙ్గము వడువునను
లోకము లలరెడు, విధమున గురియుము మేమును మార్గళి, నీరాడన్ ॥

5. కామితంబులను కొల్లగ నీడెడు సర్వసిద్ధిదము మన నోము
రాధారమణ ముకుంద మురారీ మోహన మురళీ గోవిందా ॥

# 5. మాయనై



(పరమాత్మను సేవించి, కీర్తించి, ధ్యానించినచో పాపము లన్నియు అగ్నిలోబడిన దూదివలెభస్మ మగును)



1. మాయాధిపుడై, యుండి మదురలో రాచరికంబును జేయుచును
   పావన జలములు, బారెడు యమునా తీరవిహారియై విలయుచును ॥
2. గొల్లల కులమున, వెల్లిగ విరిసిన దివ్య రత్నమయ దీపమునై
   తల్లి గర్భమును, చల్లగజేసిన వెన్న దొంగ దామోదరుని ॥
3. శుద్ధ దేహులై బుద్ధ కుసుమముల, భక్తి(తో) ని నాతని వెదజల్లి
   నోరూరంగను పాటల బాడుచు డెందము లలరగ ధ్యానింపన్ ॥
4. మునుపటి వెనుకటి పాపచయంబులు, దండిగ కొండలయు పడియున్నన్
   అగ్నిని దాకిన (తులారాశివలె) పత్తి కొండవలె నంతయు భస్మమై యడుగంటున్ ॥
5. కావున బాడుడు పావననాముని మీకు, (భక్తితో) సర్వమును భద్రముగున్
   రాధారమణ ముకుంద మురారే మోహన మురళీ గోవిందా ॥



ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA
DASI GUNTUR

# ౬. పుళ్ళుం-శిలం (7)

(ఇంకనైనను లెమ్మ అని ఒకతెను మేల్కొల్పుట తిరుప్పావైలో మొట్టమొదటి మేల్కొల్పు పాశురము)



1. పక్షి గణంబులు పరుగిడుచున్నవి యంబర వీధిని హాయిగను
పక్షి కేతనుని దేవాలయమున, నూదెడు శంఖము వినలేదా ॥

2. పూతన పాపము పానము జేసిన పావన మూర్తిని పరమేశున్
కూట శకటమును, పట్టా లూగడ కాలం దన్నిన కేశవునిన్ ॥

3. వనధి జలంబుల వటపత్రంబున నిదురంబోయెడు బాలకుని
ఉల్లములో గొని, మునులు యోగులను, మెల్ల మెల్లగా మేలుకొని

4. హరిహరి యనియెడు దివ్యనాదమిది, మా యుల్లంబులలో జొచ్చి
చల్లగ మమ్ముల మేలుకొలిపినది పిల్లా లేవవే ఇక నైనన్ ॥

5. ఎల్ల కోరికల కొల్లగనీనుట కాలవాలమే మన నోము
రాధారమణ ముకుంద మురారే మోహన మురళీ గోవిందా

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA
DASI GUNTUR

# 7. కీశ కీశ న్రెంగుం




( శ్రీ కృష్ణుని యందు మిక్కిలి ప్రేమగలిగి మేనుమరచియుండు ఒకామెను మేల్కొల్పుట)



1. కిచ కిచ లాడుచు, పులగుల గము లవి ఖేద మోదముల నంతటను
పలికెడు పలుకుల యరవుల సందడి నీచెవి నింకను బడలేదా (నీవిపుడైనను వినలేదా)
2. తట్ట బొట్టులను, గిన్నె బొట్టులును గాజులు గల గల (శబ్దింప) మ్రోగగను
కమ్మనివాసన కొప్పుల గొల్లలు చేతుల జూచుచు ముదుచుచును
3. కవ్వముచేకొని చుర్రు బుర్రు మని చిలికెడు పెరుగుల అరవులను
గొల్ల పిల్లలకు నాయకురాలా నీ కిపుడైనను వినలేదా
4. శ్రీనారాయణు నవతారంబగు చిన్ని కృష్ణునిం బాడగను
వీనుల విందుగ వినుచు నుండియును పవ్వళించియే యున్నావా.
5. వెలుగు తీగవలె తళ తళ మెరసెడు నీవెలు గంతట బర్వగలను
తలుపులదీయుచు, వెలుపల రావే పాడుద మెల్లరు గోపాలున్ (రా॥ము॥)

# 8. కీళ్వానీం

(శ్రీకృష్ణుని అనుగ్రహమునకు మిక్కిలి నోచుచున్న ఒకతెను మేల్కొల్పుట)



1. తూరుపు దిశయది, (యును) తెల తెల బారెను గేదెల పచ్చిక మేయగను
వెదలుచు నున్నవి తక్కిన పిల్లలు పోవుచు నుండగ, నే నాపి ॥

2. నిన్నుంబిలుచుటకై, నీవాకిట నందురు నిలబడి యున్నాము
వ్రతకుతూహలము గలగియుండియును పిల్లా లేవ వదెందులకో ॥

3. పాడుచు నాడుచు కానుక లందుచు కేళిని జీల్చిన కేశవుని
మల్లుల గుల్లగజేసిన దేవుని ఎల్లరుజేరి భజించినచో ॥

4. అయ్యో పాపం బిని, వాత్సల్యము మీరగ నందర ప్రేమించి
అభినందించెదు నందనందనుని పాడుద మందరు గూడుకొని ॥

5. కామితంబులను కొల్లగ నీనెదు స్వరసిద్ధిదము మననోము
రాధా మోహన కృష్ణ మురారే ముక్తి దాయకా ముకుందా ॥

# 9. తూమణి

("శ్రీకృష్ణుడు వచ్చినపుడు వచ్చుగాక" అని లేవకధైర్యముతో నుండి గోపికను మేల్కొల్పుట)



1. నిర్మల మణిమయ సౌధముచుట్టును, (తలంబున) రత్న దీపములు వెలుగొందన్
అగరు ధూపములు ఘుమఘుమ లాడుచు నంతట బర్వుచు చెన్నొందన్ ॥

2. హంస తూలికా తల్ప మధ్యమున హాయిగ నిదురలో నున్నట్టి
మేనగోడలా, మణికవాట మిది గడియను నీవే తీయవలెన్ ॥

3. అత్తా ! దానిని నీ విపుడైనను మేలు కొలుపవే వేగిరమే,
నీదు బిడ్డ ఇది మూగియో చెడిటో భ్రాంతియో ఏమైయున్నదియో ॥

4. మయగానిచే మేనే మరచెడు మంత్రముచే నభిమంత్రితయో
మామాయావిని మామా ధవునిమంగళలోకని కేతనుని ॥

5. హాయిగ బాడుచు జలకము లాడగ రావే పోవుద మందరము,
రాధారమణముకుంద మురారే మురళీ మోహన గోవిందా ॥

# 10. నోత్తుచ్చు వర్గం

(శ్రీకృష్ణుని ప్రేమానుభవము అను స్వర్గసీమలో సుఖము అనుభవించుచుండు ఒకతెను మేల్కొల్పుట)



1. నోచిస్వర్గమును, జొచ్చిన తల్లివై (యమ్మవై) తలపుల దీయక (దెరువక)
పోయినను ముద్దులు గుల్కెడు పలుకులనైనను మమ్మలరింపగ రాదేమో ॥

2. కమ్మని తావుల వీచెడు తులసిని, శిరమున చక్కగ ధరియుంచి
పొగడినంతనే పురుషార్థంబుల, నీనెడు నారాయణువలనన్ ॥

3. మున్నొకదినమున పోరుసమడిసిన, కుంభకర్ణుడే నీకోడి
తనదు నిదురయును నీకు నొసంగెనో సోమరిపిల్లా సుగుణమణీ ॥

4. నీ విపుడైనను తెలివి దెచ్చుకొని తలపు దీయవలె దయదలచి
ఒప్పుల కుప్పయి, వరలెడు కృష్ణుని పాడుచు నోమును నోచెదము ॥

5. కామితంబులను కొల్లగ నీనెడు స్వరసిద్ధిదము మననోము
రాధారమణ ముకుంద మురారే మురళీ మోహన గోవిందా ॥

# 11. కత్తుక్కరవై

(అన్ని విధముల ఉత్కర్షవతియగు రమణీమణిని మేల్కొల్పుట)



1. దూడల బోలిన యావుల గణములు మందమందలై, పిండగను
శత్రుగణంబులు, సర్వనాశమును జెందగ యుద్ధము నొనరించు ॥

2. దోష మొకించుక, లేకయు వెలసిన గోపకులంబున, వెలుగొందు
బంగరులతయై, భవ్యజఘనయై శిఃపింఛాకృతికుంతలయై ॥

3. చెలులను సయితము, మోహముగలుగ, జేయుచు వేగిర (నరుదెంచి,) రావమ్మా
మనసుకు లందరు, గుంపు గుంప్రలై వచ్చియు ముంగిట. నిలబడుచు ॥

4. నీలవలాహక శ్యామల దేహుని దివ్యనామముల, బాడినను,
కదలకు మెదలక, (నేలనిద్రించెదో) ఏమినిదురయో చెప్పవె శ్రీమతి, దాచకుమా ॥

5. మన మందరమును, మనసున కింపుగ, పాడుచు నోమును నోచినచో
సర్వసుఖంబుల, కృష్ణడొసంగును, రావే పోవుద మందరము ॥ (రా॥ము॥)




ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

# 12. కన్నైత్తుఇళంగత్తె

(శ్రీ కృష్ణుని క్షణమైనను ఎడబాయకుండుటయనెడి సత్సంపద గలవాని చెల్లెలిని మేల్కొల్పుచున్నారు)



1. లేదూడలుగల, గేదెల గుంపులు ప్రేమమీరగా, నరచుచును,
దూడల దలచుచు, పొదుగుల వెంబడి, పాలను ధారగ, విడుచుచును ॥

2. ప్రాంగణ మెల్లను, బురదగు జేసెడు శ్రీ శ్రీమంతుని, యోచెలియా
మంచుతుంపరలు, తలపై గురియగ నీవాకిటనే నిలువబడి ॥

3. దూలము పట్టుక, పెనగులాడుచును, పాడుచునుంటిమి, ప్రేమమెయిన్
కటుకు శరంబుల, రావణు గూల్చిన చిత్తహరుండగు, శ్రీహరిని ॥

4. ఇప్పటికైనను, నోటికి దెరువక, ఏమి నిదురయో, లేవమ్మా
అందరు వినినన్ నవ్విపోవుదురు, ఇంత నిదురయిది తగదమ్మా ॥

5. కోరికలెల్లను, కొల్లగ నీనుట కాలవాలమో మననోము
రాధారమణ ముకుంద మురారే మోహన మురళీ గోవిందా ॥

# 13. పుళ్ళిన్‌వాయ్

(మన నేత్రముల అందముచూచి ఆ కృష్ణుడు తానేవచ్చును అని పరుండియున్న ఒకతెను మేల్కొల్పుట)



1. కొంగరూపమున, నున్న రక్కసుని క్రుంగగ జీల్చిన, బాలకుని,
క్రూర రాక్షసుల, (గోటితో) గోటన్ మీటిన భీకర శుభకర రాఘవుని ॥

2. భక్తితో బాడుచు, బయలు దేరితిమి గోపికలందరు గుమిగూడి,
నోచెడు స్థలమును, నపుడే చేరిరి నిదురను నీవే యున్నావు ॥

3. అదిగో చూడుము, చుక్కయిమొలిచెను గురుడును నపుడే, క్రుంకిడియెన్
పక్షులు గుంపులు, కూయుచునున్నవి, లేవవె పంకజదళనయనా ॥

4. లోపలి వెలుపలి, తాపము దీరగ, గోపాలునితో, గూడుకొని,
జలకము లాళక, ఏలనె కోమలి బేలై నిదురలో నున్నావు ॥

5. దొంగపిల్లవలె నొంటిగ నీవే కృష్ణుని గూడుట మానుకొని,
కల్ల కపటములు లేక యందరము కలియుచు నాడెడు శుభదినము ॥ (రాధా

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DAS
GUNTUR

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

# 14. ఉంగళ్

(అందరిని తానే మేల్కొల్పెదనని గర్వములాడి, మరచి నిద్రించుచున్న గోపికను మేల్కొల్పుట)



1. నీదు పెరటిలో నుండెను, వనమున వెలసెడు కొలనున, నున్నట్టి
ఎఱ్ఱని కలువలు, (విడుగుచునున్నవి) నవ్వుచునున్నవి నల్లకలువ కనుమూసినది ॥

2. కావిగుడ్డలను గట్టిన, తెల్లని పలువరుసలు గల, మునివరులు,
తమ కోవెలలకు, తలుపులదీయగ వేగిర నరుగుచు, నున్నారు ॥

3. నేనే ముందుగ, లేపెద మిమ్మని పలికిన పలుకుల, దప్పయును
సిగ్గాక యించుక, లేక యేలనే పూర్ణయై పలుకక యున్నావు ॥

4. శంఖచక్రముల, కేలధరించిన (కేలంబూనిన) పంకజనయనుని, పాడగను,
రావే వేగిర మందరు, వెదలిరి, ముదమున పాడుచు పొవుదుము ॥

5. కామితంబులను కొల్లగ నీనెడు స్వరసిద్ధిదము మననోము
రాధారమణ ముకుంద మురారే మోహన మురళీ గోవిందా ॥

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

# 15. ఎల్లేఇళం

(నిద్రించుచున్న రమణీమణికిని, నిద్రమేల్కొల్పు రమణీమణులకును సంభాషణ)



1. ఓహో ముద్దుల చిలుకా యేలనే, ఇంకను నిదురలో (న) నున్నావు
చెవులు గింగురన నేల యరచెదరు, నడువుడు వేగిర మరుదెంత (ఇదిగోవచ్చితిని)

2. పుక్కిట కథలసునట్టే యుల్లుట, కెక్కున చతురతగలదానా
నీనో రీయది చాల పెద్దదని, ముందే యెరుగుదు మందరము ॥

3. కలికి పలుకులో, కౌశల మంతయు మీదే తప్పులు, నాదిగా
నీకికి వేరేఫల మే నున్నది మా సద్గోష్ఠిని, చేరుకొని ॥


4. అందరు విచ్చిర ? వచ్చి రందరును, లెక్కపెట్టుకో పలుకేల ?
మత్తగజంబును, చంపినవానిని, శత్రుమందంబును, నడుగంటన్ ॥

5. చేసిన మాయాతీతుని బాడగ రావే పోవుద మందరము
రాధారమణ ముకుద మురారే మోహన మురళీ గోవిందా ॥

# 16. నాయగనాయ్

(నందగోపుల భవనద్వారపాలకుని మేల్కొల్పుట)

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR



1. మా నాయకుడగు, నందగోపకుని, కోవెలగాచెడు, పాలకుడా !
గరుడధ్వజముతో, రాజిలు చుందెడు తోరణ ద్వారపు పాలకుడా ॥

2. గంటలు మ్రోగెడు, బంగరు తలపుల గడియను దయతో, దీయుమురా
గొల్లపిల్లలము, మాకు నిన్ననే కొల్లగ కానుక లిచ్చెదను. (లొసగెదను) ॥

3. తప్పక రందని, మామణివర్ణుడు, మా మాయావియు వాక్రుచ్చెన్
భావశుద్ధతో, సుప్రభాతమును సొంపుగ బాడగ వచ్చితిమి ॥

4. మొట్టమొదటనే యోయాటంకము పెట్టక విదువుర మాసామీ,
నీవు బాగుగా బిగియించనయా తలపును దీయుము, భవ్య మగున్ ॥

5. కోరికలెల్లను, కొలగ నీనెడు స్వరసిద్ధిదము మననోము
రాధారమణ ముకుంద మురారే మోహన మురళీ గోవిందా ॥

ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR

# 17. అంబరమె

(నందగోపులు, శ్రీయశోదాదేవి, కృష్ణుడు, బలరాముడు మున్నగువారిని మేల్కొల్పుట)



1. మధురజలంబుల, పట్టు పుట్టముల (చీరలను) కమ్మని యన్నము, మా కిడెదు.
మాకులపాలక, నందగోపకా, వేగిర మిపుడే, మేల్కొనరా ॥

2. కొమ్మల కెల్లను, కమ్మనిచిగురై గోకులదీపక, జ్యోతియునై
మందలవారికి, మహారాణివై యుందు యశోదా, మేల్కొనవే

3. అద్భుతార్భకుడవై లోకంబుల నచ్చెరువందగ, దా గొలిచి,
యసురల కలిమిని, సురులకు నొసగిన, పరమమహేశా, మేల్కొనరా ॥

4. చొక్కపు బంగరు, గండ పెండెరము, నిండుగ కాలం, ధరియించి
దండి మేటివై, యుండెదు రామా నీ తమ్మునితో, మేల్కొనరా ॥

5. కామితంబులను కొల్లగ నీనెదు సర్వసిద్ధిదము మననోము
రాధారమణ ముకుంద మురారే మోహన మురళీ గోవిందా ॥

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

# 18.ఉందుమద

(నప్పిన్నైపిరాట్టిని (నీళాసుందరిని) మేల్కొల్పుట)



1. మదపుటేనుగల, బోలెడు బలమును పగతుర నణచెడు, పౌరుషము
దండిగగలిగిన, నందునికోడల ! యోనప్పిన్నా ! మేల్కొనవే ॥

2. కమ్మని తావుల, నెల్లెడ జిమ్మెడ, ధమ్మిల్లం బది, తూగాడన్
మెల్లగ మేల్కొని ముద్దులు గుల్కుచు తలుపు దీయవే, దలయుంచి ॥

3. కుక్కుట గణములు, కొక్కొరకో యని కూయుచునన్నవి, (పిలుచుచున్నవి) యింతటను
మల్లెపందిలిని గండుకోయిలలు పాడుచునన్నని ఇంపుగను ॥

4. బంతులు గుల్కెడు వ్రేళ్లన్ రాజిలు, పాటలపంకజహస్తముతోన్
కేలం దొడిగిన పసిండి గాజులు ఘల్లుఘల్లు మని మ్రోగగను ॥

5. నీదు మణాళుని పాడుటకొరకే వచ్చితిమందరుముదమలరన్
తలుపుల దీయవే హాయిగ నందరు, కణ్ణని బాడుచు నాడుదము (రా॥ము॥)

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

# 19. కుత్తువిళక్కెరియ

(మరల నీళాదేవిని మేల్కొల్పుట)



1. గుచ్ఛదీపములు, తళతళ మెరయుగ, ఏనుగు దంతపకోళులపై
   బాగుగ నమరిన, రత్న ఖచితముగు, బంగరు మంచమునం దుండు ॥
2. హంసతూలికాతల్ప మధ్యమును సంతస మెసగగ దా నెక్కి
   పుష్పగుచ్ఛములు ఘుమఘుమలాడెడు, కుటిల కుంతలాలంకృతయై,
3. లీలల దేలెడు, నీళాస్తనముల విచ్చిన యురమును, హత్తించి,
   వెచ్చగ నిదురం బోవుచు నుండెను ముద్దుల బాలా మేల్కొనరా (పలకుమురా)
4. కాటుక నంలదిన, చేరెడు కన్నుల చెలువము మీరెడు ఓ చెలియా
   నీమణవాళుని, నిప్పటికైనను నిదుర లేవగా, నియ్యగదే ॥
5. ఎంతయేని నీవాతని విరహము తాళగజాలక, యుండినను
   న్యాయముగా దిది, నీకుం దగ దిది లేవనీయ్యవే, మదమారన్ (రా॥మ॥)

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

# ౨౦. ముప్పత్తు మూవ్వర్

(మమ్ము ఇప్పుడే స్నానమాడజేయుమా అని ఆదేవిని, అంతకు ముందు కృష్ణుని మేల్కొల్పుట)



1. ముప్పది మువ్వురు, దేవగణంబుల ముందుగ దానే, యరుదెంచి,
భయ కంపంబుల, బారగ దోలిన ముద్దులబాలా మేల్కొనరా ॥

2. తనువున మనసున, మాటలయందును మార్పు లేకనే, యుండియును
పరాక్రమంబున, పగతుర నణచెడు పరమపావనా, మేల్కొనరా ॥

3. బంగరు గిండ్లన పాలయిండ్లతో దొండపండు కెమ్మోవియును
పిడికెడు నడుమును సొంపుగ నుండెడు మాసిరి ! రాణీ ! మేల్కొనవే ॥

4. వింజామరములు, ముద్దుటద్దములు మొదలగుమంగళ, ద్రవ్యములన్
ముచ్చట దీరగ, దెచ్చియిచ్చి మరి ముదమున మాతో, గూడుకొని ॥

5. నీమణవాళుని మాతోజలకము లాడింపగదే, ముదమారన్
శోభనగీతము గోపిక లెల్లరు మంగళవాద్యముతో బాడన్ (కామి॥ గో॥)

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

# 21. ఏత్తక్కలంగల్



(నీళాదేవితో గూడ అందరును శ్రీ కృష్ణుని వీరచినతమును ప్రశంసించుచు మేల్కొల్పుట)



1. కుండలు మెండుగ, బెట్టిన కొలదిని, పొంగుచు పొరలెడు, క్షీరమును
ఎడతెగకుండగ, దండిగ బిండెడు గజముల బోలిన, గోగణముల్ ॥

2. మెండుగ గలిగిన, నందగోపకుని, ముద్దులబిడ్డా, మేల్కొనరా,
వేదవేద్యుడై, పురుషోత్తముడై, భక్తుల పాలిటి, కల్పకమై ॥

3. భువనతలంబున, భవ్యతేజమై వెలిగెడు సామీ, మేల్కోనరా !
సగతురగణములు, పరాభూతులై నీ ప్రాంగణమున, నిలవబడి,

4. మిగులదీనులై, నీతిరువడులను (నీ పదంబులను) మ్రొక్కినుతించిన రీతిగను
స్రుక్కుచు ప్రేమతో, నీపదంబులకు మంగళ చయములు బాడుచును ॥

5. ముదము మీరగా పొగడుచునుంటిమి సదయుడవై దయచేయుమురా
కామితంబులను కొల్లగ నీనెడు సర్వసిద్ధిదము మననోము (రా॥ము॥)

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



# ౨౨. అంగణ్ మాల

(కృష్ణుడు తననేత్ర పద్మములచే మెల్ల మెల్లగ చూడవలయునని ప్రార్థించుట)



1. భవ్యంబగునీ, భూమండలమును, పాలనజేసెదు, భూపతుల
పరి పరి విదముల, పరాభూతులై గుంపు గుంపులుగ, నరుదెంచి, ॥

2. నీమంచముకడ, పాద పీఠమున మ్రొక్కి నుతించిన, రీతిగను
మిక్కిలి మక్కువ, నీనికటంబును చేరి సుఃంపగ, వచ్చితిమి ॥

3. మువ్వలు (గజ్జలు) మూతిని, విప్పిన విధమున ఇంచుక వికసించిన యట్టి
ఎఱ్ఱని చుక్కని, కన్నుదామరల నించుక మాపై, నుంచుమురా ॥

4. ఏక కాలమున, చంద్రుడు సూర్యుడు నుదయమునొందిన, రీతిగను
కన్నుదోయితో మము గించినచో మన్నె పాపము లడుగంటున్

5. కోరిలెల్లను, కొల్లగ నీనెదుసర్వసిద్ధిదము మననోము
రాధారమణ ముకుంద మురారే మురళీ మోహన గోవిందా ॥

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

# 23. మారిమలై

(శ్రీయశోదయొక్క సింహపుగొదమను(కృష్ణుని) చూచి, నీవు సింహాసనమున వేంచేసియుండి మావిన్నపములను విందువు గాక అని ప్రార్థించుట)



1. వాన కాలమున, కొండ గుహలలో (గాఢ) హాయిగ నిదురలో, నున్నట్టి
సింహకిసోరము, మేలుకొనినదై నిప్పులుకన్నుల, గ్రక్కుచును.

2. నేలం బొరలెడు, ధూళి ధూసరిత కేసర జాలము, విదలించి
ఒడలిని విరచుచు, నిక్కుచు నరచుచు వెడలెడు సింగము, వదువునను ॥

3. కువలయ కోమల నీలదేహుండై నీ, కోవెలనుండియు వేంచేసి,
సంపన్నంబగు సింహాసనమున కూర్చొని మామొర లాలించి ॥

4. పరమానుగ్రహ పరిపూర్ణుడవై మాదుకోరికల దీర్చుమురా
రాధా మోహన కృష్ణ మురారే అరవిందా ప్రియ గోవిందా ॥

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



# 24. అన్నివ్వులగ మళందాయ్

( శ్రీకృష్ణుని నడకల అందము, చక్కనితీరు, శరీరము సొంపు పెంపెలను చూచి,
మంగళాశాసనము చేయుట)



1. నాడు లోకముల ముద్దుగ గొలిచిన, పాదంబులకిదె మంగళము
గోవర్ధనగిరి లీలగ నెత్తిన, చేతులకిదె శుభ మంగళము ॥

2. మొండి రావణుని ఖండించిన యా దండి మగటికి మంగలము
బండి రక్కసుని పిండిగ జేసిన, దివ్య శక్తికిది మంగళము ॥

3. దూడను రాయిగ విసరిన వీరుని, పాదంబులకిదె మంగళము
చిన్ని నోటిలో నన్నియు జూపిన మాయా బిడ్డనికి మంగళము ॥

4. బల్లెముచేకొని పగతుర జంపిన పావన మూర్తికి మంగళము
మాయా వాదము మంటన్ గలిపిన, మంగళ మూర్తికి మంగళము ॥

5. అని యనవసరము, నీదు విక్రమము, పాడుచు కానుక లందుటకు
భాగ్యవశంబున నే దరుదెంచిన మమ్ముల దయతో జూడురాముర (రా॥ము॥)

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

# 25. ఓరు త్తిమగనాయ్ (26)

(పఱై తప్పెటలు) అను నెపమున తమ్ము అంగీకరింప వలయునని ప్రార్థించుట



1. ఒకలై బిడ్డవై, పుట్టిన రాత్రియె మరియొక్కతెకును, బిడ్డడవై
దొంగ చాటుగా, బెరుగుచు నుండగ, అది సహించిపక క్రౌర్యముతోన్ ॥

2. నీకు చెడుగునే, తలచునుండెడు. కంసుని కడుపున, చిచ్చువలె
వెలుగుచు నుండెదు, యో పురుషోత్తమ, నిను వేడుడకే వచ్చితిమి ॥

3. కానుకలెల్లను, మాకు నొసంగిన, సిరికి సిరివై, విలసిల్లు
నీ సంపదయును, నీ శౌర్యంబును, ముదము మీరగా బాడుచును ॥

4. మా పరితాపము, లెల్లను దీరద, మహాదానందుము, పెంపొందన్
ఆడుచు పాడుచు, లీలల దేలును, నీతో నుందుము హాయిగను

5. కామితంబులను కొల్లగ నీనెడు సర్వసిద్ధిదము మననోము
రాధా మోహన కృష్ణమురారే మురళీ మోహన ముకుంద ॥

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



# ౨౬. మాలే మణి వర్ణా

(నోమునకు కావలసిన ఉపకరణములను యాచించుట)



1. స్వాశ్రిత మునిజన, మోహా ముగ్ధుడై నేనే మరచెదు, మణివర్ణా
మార్గళిస్నానము, చక్కగజేయుట కనువగు శిష్టుల, పద్ధతికిన్ ॥

2. ఏమి వలయునని యడిగెద వేనిన్ జెప్పెద మింపుగ వినవోయి
ఎల్ల జగంబులు, గడ గడ లాడగ, గొప్ప ఘూషమును, గలదియును ॥

3. పాల వన్నెగల, పాంచజన్యమును బోలిన తెల్లని, శంఖములున్
సువిశాలంబై, సుశ్లాఘ్యంబై యుండెడు పటహాము, కావలయున్

4. మంగళంబులను, పాడెడు వారును ధగ ధగ వెలిగెడు, దీపములన్
గరుడ ధ్వజములు, చాంద్నీ గుడ్డలు వేలకు వేలుగ వలయునురా ॥

5. అన్ని లోకముల, మాయగ భ్రమింగుచు మఱ్ఱి యాకులో, మైమరచు
మాయల వాడా ! మాకు నొసంగుము నందనందనా (బాలగోపాల) దయతోడన్ (రా॥ము॥)

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

# 27.కూడారైవెల్లుంశీర్ (28)

(నోమునోచిన తరువాత తాము పొందు సన్మానమును కీర్తించుట)



1. కూడని వారిని నోడగ గొట్టెడు గుణ గణ బూషణ గోవిందా
నిన్ను బాడుచును మేము గైకొనెడు కానుక లెవ్వియొ వినవోయి ॥

2. జగములు పొగడెడు గుణములు గలిగిన గల గల మ్రోగెడు గాజులును
బాగుగ నమరిన భుజకిరీటములు తళతళ మెరసెడు కమ్మలును ॥

3. కళ కళ లాడెడు కర్ణ పుష్పములు, ఘల్లు ఘల్లు మను నూపురముల్
పులరకంబులగు నాభరణంబుల నింపు మీరగా ధరియించి ॥

4. పళ పళ మెరసెడు పట్టు కోకలను, గట్టిగ మేనం గట్టుకొని,
పిమ్మట పాలలో, నుడికికన యన్నము, మునుగగ నేతిని గురింపించి ॥

5. మోచై వెంబడిగారుచు నుండగ కుడిభుజింతము చల్లగను
రాధారమణ ముకుంద మురారే మోహన మురళీ గోవిందా ॥

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



# 28 కరవైగళ్ పిన్ చెన్రు

(ఉపాయము ఏమియు తెలియని గొల్లపిల్లలము: మమ్ము దయచూడుమా ! అని విన్నపము చేయుట)



1. ఆవుల వెంటను అడవుల దిరుగుచు, అన్నము దినియెదు పిల్లలము,
తెలివి యొకించుక లేకయు నుండెదు,గొల్లజాతిలో బుట్టినను ॥

2. గొప్పగ మెలగెదు నీకులజులమై వెలసెదు పుణ్యము మాకబ్బెన్
కొదవయొకింతియు లేకయువరలెదు గోకుల తిలకా గోవిందా ॥

3. నీతో మాకిల గలగిన బంధము, మన కిక వీడగ రానిదిరా
తెలివి యొకింతయు లేకయ బ్రతికెదు, గొల్ల పిల్లల మైయుంటన్ ॥

4. ప్రేమ మీరగ చిలిబిలి పేరుల, పిలిచిన కోపము జెందకురా
స్వామీ నీవే మా నోమునకై ప్రేమ కానుకల నొసగవలెన్
రాధారమణ ముకుందమురారే మోహన మురళీ గోవిందా.

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

# 29. శిత్తుంశిరుగాలెవందు (30)

(తిరుప్పావు యొక్క ప్రత్యేకమైన మహా పరమార్థమును వ్యక్తీకరించు పాశురము)




1. వేకువ జామున నందరు ముదమున, వచ్చి వందనము అర్పించి
నీ బంగరు పద కమలము బొగడుట, కర్థం బేమో వినవోయి ॥
2. ఆవులు మేపుచు పొట్ట బోసికొను నజ్ఞల కులమున జన్మించి
నట్టి దేవుడవు, మాకైంకర్యము, గైకొనదుండట తగదుగదా ॥
3. ఇట్టి కానుకల తృప్తులమై, మే మెన్నిటికైనను మనగలమా
కావున నెప్పటి కెన్ని జన్మముల, కైనను నీ తోడిదే లోకం ॥
4. నిన్ను విడచి యొకనిమిష మేనియును, నిలువగ జాలము నిక్కమురా
సర్వదేవముల సర్వకాలముల సర్వావస్థల, నీచరణ, కమల సేవలను,
జేయుచునుందుము సానందంబున గోవిందా ॥
5. మరెట్టి కామముల కలలోనైనను, కోరము నిక్కము గోపాలా
అన్ని సమయముల నన్ని భోగముల.
కలసి భుజింతము శ్రీ కృష్ణా, చేరి భుజింతము శ్రీ లక్ష్మీరాధా . . . గోవిందా ॥

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



# ౩౦. వంగక్కడల్ క్కడైన్ద

(ఈ దివ్య గ్రంధమును అభ్యసించువారు శ్రీపతి యొక్క దివ్యానుగ్రహమునొంది, ఆనందము ననుభవింతురు)



1. క్షీరసాగరము, కృగ జిలికిన కమలనాథుని కేశవుని
సుమ, మణిభూషణములు ధరియించిన రమణులు చంద్రుని సమవదనల్ ॥

2. వచ్చినుతించుచు కానుకలందిన, విదమును విశిదము గావించు
విల్లిపుత్తూరిలో, విరుల దండలను, వటదళ శయనున కర్పించు,


3. భట్టనాయకుని, ముద్దుపట్టియగు, గోదయొగట్టిన మాలలను
ముప్పటి తప్పక నెప్పుడు గళమున, ధారణ జేసెదు ధన్యులిలన్ ॥

4. నాలుగు భుజముల దామర కన్నుల ముద్దుమోముతో రాజిలెడు
లక్ష్మీరమణుని కరుణా వశమున, ఆనందంబును, బొందుదురు ॥

5. కోరిన లెల్లను, కొల్లగ నీనుట, కాల వాల మేమన నోము


రాధారమణ ముకుంద మురారే మురళీ మోహన గోవిందా ॥





SARVAM SRI KRISHNARPANA MASTHU

# TIRUPPAVAI



ADIYEN



NAMBURU SIRISHA
RAMANUJA DASI
GUNTUR